క్లుప్తంగా

రంజాన్ శుభాకాంక్షలు



కమలాపురం : నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి రంజాన్ శుభా కాంక్షలు తెలియజేశారు. శనివారం ముస్లిం సోదరులందరూ సంతోషంగా పవిత్ర రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

నేడే ఈద్-ఉల్-ఫితర్

కమలాపురం : ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ పండుగను శనివారం నిర్వహించుకోవాలని దర్గా-ఏ-గఫారియా, ఖాదరియా పీఠాధిపతి హజరత్ మహమ్మద్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి తెలిపారు. శుక్రవారం రాత్రితో రంజాన్ మాసం ముగిసిందని, షవ్వాల్ నెల మొదటి రోజును ఈద్-ఉల్-ఫితర్ పండుగగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు.

కమలాపురం పట్టణంలోని వివిధ మస్జిద్‌లలో నమాజ్ వేళలు ఇలా ఉన్నాయి.

ఈద్గాలో 9.30గం
దర్గా మస్జిద్-10.00గం.
మస్జిద్-ఏ-మదీన మర్కజ్ 8.00
మస్జిద్-ఏ-ఇబ్రహీం- 9.00
మస్జిద్-ఏ-అబూబకర్ సిద్దిఖ్- 8.30
మస్జిద్-ఏ-ఉస్మాన్-8.00
మస్జిద్-ఏ-అక్సా-8.45
మస్జిద్-ఏ-మహ్మదీయ- 8.00
మస్జిద్-ఏ-ఖాదరియా-9.00నిర్వహిస్తున్నట్లు సంబంధిత మస్జిద్‌ల నిర్వాహకులు తెలిపారు.

పీహెచ్‌సీ తనిఖీ

చింతకొమ్మదిన్నె : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం అడిషనల్ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎస్.ఖాదర్‌వల్లి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని మందులను, రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని లైబ్ర సొసైటీ మొబైల్ ఫుట్ కేర్ యూనిట్ వారు తయారు చేసిన చెప్పులను లెప్రసీ రోగులకు అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ కె.రాఘవేంద్ర, ఎంఓ లక్ష్మీపతి, డీపీఎంఓ సుకుమార్, సీహెచ్‌ఓ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

కొండాపురం : మండల పరిధిలోని ఏటూరు గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో కృత్రిమ గర్భాధారణ ద్వారా జన్మించిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ సి.శారదమ్మ నిర్వహించి మాట్లాడారు. పాడిరైతులకు సలహాలు, సూచనలు తెలిపారు. లేగ దూడల సంరక్షణ వా టి యాజమాన్యం సకాలంలో నట్టల నివారణ మందులు టీకాల ప్రాముఖ్యత మరియు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పెయ్య దూడల పుట్టుకకు అవసరమైన వీర్యాన్ని రాయితీపై ఇస్తున్నామన్నారు. లేగ దూడలకు సంబంధించిన యాజమానులకు బహుమతు లు అందజేశారు. డీఎల్‌డీఏ డిప్యూటీ డైరెక్టర్ జి.రమేష్, ముద్దనూరు సహాయ సంచాలకులు డాక్టర్ నేతాజీ, డాక్టర్ బి. శివరామిరెడ్డి, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు

విద్యా సంస్కరణలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి

వల్లూరు : పాఠశాలల్లో అమలవుతున్న విద్యా సంస్కరణల గురించి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గంగాయపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో వల్లూరు, కమలాపురం, యర్ర గుంట్ల మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు శుక్రవారం నిర్వహించిన సామాజిక తనిఖీ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలు తీరు వివరాలను సామాజిక తనిఖీ ద్వారా నిర్దేశిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ఫలితాలను విద్యార్థులకు అందేలా ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. సమగ్ర శిక్ష సీఎంఓ మిట్టా కేశవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీలోపు సామాజిక తనిఖీని పూర్తి చేయాలన్నారు. ఎంఈఓలు లిల్లెమ్మ, జాఫర్ సాధిక్, సుబ్బారావు, రీసోర్ పర్సన్‌లు సురేష్, రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

కనుల పండువగా హేలాంబ తిరునాల



బంగారు చీర అలంకరణలో అమ్మవారు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి

కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పలిలో వెలసిన హేలాంబ అమ్మవారి తిరునాల మహోత్సవం వైభవంగా జరిగింది. ఈనెల 16వ తేదీ నుంచి జరుగుతున్న ఈ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రధాన తిరునాల జరిగింది. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మాచునూరు ఇంద్రావతమ్మ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి బంగారు కిరీటం, బంగారు చీర, ఆభరణములను ఊరేగింపుగా తీసుకువచ్చి అలంకరించారు. అనంతరం గ్రామంలోని పలు వీధుల గుండా ఈ ఊరేగింపు సాగింది. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.

జనసంద్రమైన పెద్దచెప్పలి: పెద్దచెప్పలి హేలాంబ తిరునాల జిల్లాలో ప్రఖ్యాతి గాంచడంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో పెద్దచెప్పలి గ్రామం జనసంద్రంగా మారింది. భక్తులకు నిర్వాహకులు అన్నిఏర్పాట్లు చేశారు. అలాగే దాతలు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఆలయ సమీపంలో రాత్రి రాష్ట్రంలోనే ప్రఖ్యాతి గాంచిన కళాకారులచే శ్రీరామాంజనేయ యుద్ధం, దేవ నర్తకి నాటకాలు ప్రదర్శించారు.

అట్టహాసంగా బండ లాగుడు పోటీలు

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 11 కాండ్ల ఎద్దుల జతలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. కాగా ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్, సీకేదిన్నె జడ్పీటీసీలు ఈ పోటీలను ప్రారంభించారు. బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. చీకటి పడే వరకు పోటీలు నిర్వహించారు. మిగిలిన వాటికి శనివారం పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహు మతి రూ.1 లక్షతో పాటు మొత్తం 11 బహుమతులు ప్రకటించారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట



మహిళ సమస్యను వింటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడి

పెద్దముడియం : పేదల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధి పెద్దపసుపుల గ్రామంలోని కాలనీల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీస్తూ..సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు మహిళలు తమకు ఇళ్ల పట్టాలు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినెలా సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో మాదిరి కాకుండా వైఎస్సార్‌సీపీలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. అర్హత ఉండి ఇంకా ఎవరికైనా పథకాలు రాకపోతే తమ దృష్టికి తేవాలన్నారు. అనంతరం గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, సర్పంచ్ కటారు నిర్మల, బాపతిరమణారెడ్డి, శివశేఖర్‌రెడ్డి, పి.శివప్రసాద్, సి.మనోహర్, టి.పద్మనాభరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, ఎం.ఎల్.శివారెడ్డి, సర్వేష్‌రెడ్డి, బాబురెడ్డి, చిన్న రాంపుల్లారెడ్డి, మధుసుదన్ రెడ్డి, నాగేష్‌రెడ్డి, అధికారులు వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి గృహసారథులు, కన్వీనర్లే కీలకం

జమ్మలమడుగు : సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రభుత్వానికి కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో దేవగుడి గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. నాడు ముఖ్యమంత్రిగా రామారావు మండల వ్యవస్థను తీసుకుని వస్తే నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించేవిధంగా గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలన్నారు. చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ మాట్లాడుతూ ఈ పథకాలు తిరిగి రావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



ప్రభుత్వం మంజూరు చేసిన కళ్ల అద్దాలతో విద్యార్థులు

చక్రాయపేట : మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గండి గురుకుల పాఠశాలలోని వి ద్యార్థులకు శుక్రవారం కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు కంటి వైద్యాధికారి రెడ్డెన్న తెలిపారు. జాతీయ అంధత్వ నివారణ సంస్థ తరఫున గత నెల్లో గండి గురుకుల పాఠశాలలో 500 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 37 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీంతో ప్రభుత్వం విద్యార్థులకు కళ్ల అద్దాలు సరఫరా చేయడంతో వాటిని విద్యార్థులకు అందజేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చక్రాయపేట, సురభి ప్రభుత్వ వైద్యాధికారులు శ్రీవాణి, శివప్రసాద్, సీహెచ్‌ఓ వెంకటరమణారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పులివెందుల టౌన్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పరిశీలించారు. పట్టణంలోని స్థానిక సబ్‌రిజిస్ట్రార్ వద్ద జరుగుతున్న రోడ్డు పనులను, నీటి సరఫరా పైపులైన్ పనులను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి పరిశీలించారు. అనంతరం పులివెందుల మెయిన్ రోడ్డులో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులను తనిఖీ చేసి మాట్లాడారు. ప్రజల రవాణా సౌకర్యానికి ఇబ్బంది లేకుండా మెయిన్ రోడ్డు పనులను వేగవంతం చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్, సచివాలయ అడ్మిన్లు, ప్లానింగ్, శానిటేషన్ సెక్రటరీలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్పందన, రీసర్వే, జగనన్న నగరబాట, రోడ్డు రిపేర్లు, క్లీన్ ఆంధ్రప్రదేశ్ తదితర పథకాల అమలుపై చర్చించారు. టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుకుందాం..



విద్యార్థులతో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుర్రప్ప, తదితరులు

వేంపల్లె : అడవులు, వృక్షాలు, వన్య ప్రాణులు, ప్రకృతిని కాపాడుకుందాం.. పర్యావరణాన్ని రక్షించుకుందామని వేంపల్లె ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గుర్రప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం అటవీ శాఖ రేంజ్ అధికారి బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇడుపులపాయలో ఉన్న నెమళ్ల పార్కును సందర్శించి వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులలో అవగాహన పెరగడం చాలా అవసరమని.. తద్వారా వారు మిగతా సమాజానికి సంధాన కర్తల్లా పనిచేస్తారన్నారు. ప్రస్తుత సమాజంలో అటవీ సంరక్షణ తప్పనిసరి అని, భవిష్యత్ తరాలకు ఇవ్వగలిగే అత్యంత ముఖ్యమైన బహుమతి ప్రకృతి పచ్చదనమని దీని కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు చాలా కీలకపాత్ర పోషిస్తాయని.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుళరెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ మధు తదితరులు పాల్గొన్నారు.

పనులలో నిర్లక్ష్యం చూపితే చర్యలు



అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల : పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులను హెచ్చరించారు. పట్టణంలోని భాకరాపురంలో ఉన్న పాడా కార్యాలయంలో పీఆర్ అధికారులతో పనుల పురోగతిపై ఆయన శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, అలాగే ఇంకా ప్రారంభించని పనులు రద్దు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలు, షాదీఖానాలు, పీర్ల చావిళ్లు, రోడ్డు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఏఓ ప్రభాకరరెడ్డి, పీఆర్ ఈఈ ఓబుళరెడ్డి, డీఈలు రవిచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నియోజవర్గంలోని ఏఈలు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం(రేపు) ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు, వంటి ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ దినేష్‌కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు, కిడ్నీలో గడ్డ లు, కిడ్నీ అండ్ యూరిన్ ఇన్ఫెక్షన్, మూత్ర తదితర సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ప్యాంక్రియాస్ క్యాన్స ర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

బీటెక్ రవి క్షమాపణ చెప్పాలి

– వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బూసిపాటి కిషోర్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బూసిపాటి కిశోర్ తదితరులు

కడప కార్పొరేషన్ : పులివెందుల నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి బహిరంగ క్షమాపణ చెప్పాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బూసిపాటి కిషోర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ టీవీ ఛానెల్‌కు బీటెక్ రవి ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. బీటెక్ రవి పులివెందుల చరిత్ర గూర్చి చెప్పకుండా సిగ్గూ, లజ్జ విడిచి ఇంటర్వ్యూను కొనసాగించడం దారుణమన్నారు. ముందే రాసుకున్న స్క్రిప్టు ప్రకారం వారి ఇంటర్వ్యూ సాగిందన్నారు. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌లోని తన ఇంటిలో పేకాట ఆడుతూ బీటెక్ రవి పట్టుబడ్డారని, బెంగళూరులో పేకాట క్లబ్‌లు నిర్వహిస్తూ, అసాంఘీక కార్యకలాపాలు సాగిస్తుంటారని ఆరోపణలు ఉన్నాయన్నాయన్నారు. వీటి గూర్చి ఇంటర్వ్యూలో ప్రశ్నలు అడిగి ఉంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. వైఎస్ వివేకా హత్య కేసును అన్ని కోణాల్లో విచారించి నిజమైన దోషులను శిక్షించాలని, సంబంధం లేని వారిని ఇందులో ఇరికించవద్దని తాము సీబీఐని కోరుతున్నామన్నారు. కొన్ని పత్రికలు, కొన్ని ఛానెళ్లు స్వయంగా చూసినట్లు, విన్నట్లు కథనాలు వండి వారుస్తున్నాయన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పకుండా పులివెందుల్లో తిరిగే అర్హత బీటెక్ రవి కి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ దేశ చరిత్రలో పులివెందులకు ఒక ప్రత్యేక స్థానముందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పి. సంపత్ కుమార్, శ్యాంసన్, బండి వెంకట రమణ, లక్ష్మినారాయణ, మనోజ్ పాల్గొన్నారు.

వ్యక్తుల అదృశ్యంపై కేసు నమోదు



గొడ్డు మురళి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిలంకూరు గ్రామానికి చెందిన గొడ్డు మురళి అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ మంజునాథ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం వంగనూరు చెందిన మురళి ప్రస్తుతం చిలంకూరులో నివాసం ఉంటున్నాడు.

మాలెపాడులో.. మాలెపాడు గ్రామానికి చెందిన కాకనూరు పుల్లారెడ్డి (27) ఈనెల 18వ తేదీన అదృశ్యమైనట్లు భార్య నాగదివ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కలమల్ల ఎస్ఐ శివప్రసాద్ శుక్రవారం తెలిపారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం



కె.రాజుపల్లెలో బ్రోచర్లను ప్రజలకు అందిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నేతలు

చక్రాయపేట : రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్ననే గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు మన ఇళ్లకు వస్తాయని వైఎస్ఆర్‌సీపీ నేతలు ప్రజలకు తెలిపారు. శుక్రవారం మండలంలోని కె.రాజుపల్లె గ్రామంలోని రాజుపల్లె, నక్కలదిన్నెపల్లె, దళితవాడ, బీసీ కాలనీల్లో మానమ్మకం నువ్వే కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు, పార్టీ నేతలు బాలనాగిరెడ్డి, శంకర్‌రెడ్డి, రమణారెడ్డి, ఉపసర్పంచ్ గంగిరెడ్డి, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను, ఆపథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. అనంతరం వారి అనుమతితో మానమ్మకం నువ్వే జగనన్న అనే స్టిక్కర్‌ను వారి ఇంటికి అంటించారు.

వేముల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక అమ్మవారిశాల వీధి, ఈడిగ బజార్, రజక వీధులలో మా నమ్మకం నువ్వే జగన్.. జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను అడిగి తెలుసుకుని లబ్ధిదారుల నుంచి పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు. వచ్చే ఎన్నికలలో జగనే సీఎం కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ రాజన్న, కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా, రామసుబ్బారెడ్డి, చలపతి, వెంకట శివారెడ్డి, బస్సు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర మాసం రంజాన్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డి తదితరులు

పులివెందుల టౌన్ : రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైందని వైఎస్సార్‌సీపీ నేతలు వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డిలు అన్నారు. ప్రతి ఏడాది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం స్థానిక వీజే ఫంక్షన్ హాలులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డిలు హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు తరలివచ్చారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలకు రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మైనార్టీలకు సబ్‌ప్లాన్ ఏర్పాటుతో పాటు ముస్లింలకు సంబంధించిన ఉర్దూ భాషను ఆంధ్రప్రదేశ్‌లో రెండవ అధికార భాషగా ప్రకటించారన్నారు. మైనార్టీ నాయకులు నూరుల్ల, ఖాదర్‌బాషా, రఫీ, గఫూర్, రసూల్, బాబావల్లి, ఖాదర్‌వల్లి, చాంద్‌బాషా, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, సోపాల వీరా, వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు వెంకటనాథరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మెన్ బ్యాటరీ ప్రసాద్ పాల్గొన్నారు.